06ATP27_06ATP27.qxd 28-02-2024 PM 10:48 Page 1



## నూతన సబ్ స్టేషన్ ద్వారా నాణ్యమైన విద్యుత్ సరఫరా

**- కొనకొండ్లలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి**

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమం దృశ్యం

నూతన సబ్ స్టేషన్ వినియోగం లోకి రావడం ద్వారా గృహ అవసరాలతోపాటు వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్ సరఫరా కొనసాగుతుందని ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని వజ్రకరూరు మండలం కొనకొండ్ల గ్రామంలో 1.75 కోట్ల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన విద్యుత్ సబ్ స్టేషన్‌ను బుధవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివ రామిరెడ్డి మాట్లాడుతూ లో ఓల్టేజీ సమస్య, విద్యుత్ కోతలను నివారించాలన్న ఉద్దేశంతో 10 గ్రామాలకు ఒక విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. సమస్యను వివరించిన వెంటనే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేశారని ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. నూతన విద్యుత్ సబ్ స్టేషన్ అందుబాటులోకి రావడంవల్ల మండలంలోని 10 గ్రామాలకు విద్యుత్ సరఫరా మెరుగుపడనుందన్నారు. నియోజకవర్గంలో మరికొన్ని విదు య్త్ సబ్ స్టేషన్లు నిర్మాణంలో ఉన్నాయని అవి కూడా త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఇందిరమ్మ, విద్యుత్ శాఖ డీఈ రాజశేఖర్, డిప్యూటీ ఏడీ మహేష్, ఏఈ షేక్షావలి, సబ్ స్టేషన్ నిర్మాణసంస్థ శిరిడిసాయి ఎలక్ట్రికల్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ సైట్ మేనేజర్ రవి, ఎంపీటీసీలు పాపన్న, ముద్దయ్య, మునయ్య, వైసీపీ నాయకులు రమాణారెడ్డి, తిప్పారెడ్డి, శంకర్‌రెడిడ, తిరుపాల్‌యాదవ్, మారుతి, సుంకన్న, రామచంద్ర, రామాంజినేయులు, హనుమంతు, వడ్డే గోవిందు, అంజి, లాలెప్ప, తిప్పన్న,గురుస్వామి,గురు,కేశన్న తదితరులు పాల్గొన్నారు.

## 50,469 మంది రైతులకు రూ.10.09 కోట్ల వైఎస్సార్ రైతు భరోసా, పీయం కిసాన్ సాయం

**- వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ**

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

నియోజకవర్గంలోగల ఐదు మండలాల్లోని 50,469 మంది రైతులకు వైఎస్సార్ రైతు భరోసా-పీయం కిసాన్ కింద ఈ ఏడాదిలో మూడవ విడతగా ఒక్కొక్కరికి 2వేల రూపాయల వంతున 10.09 కోట్ల రూపాయల సాయాన్ని వారిబ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసిందని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ తెలిపారు. బుధవారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఉరవకొండ మండలంలో 9.188 మంది రైతులకు 1.84 కోట్లు, విడపనకల్లు మండలంలోని 11,564 మంది రైతులకు 2.31 కోట్లు, బెలుగుప్ప మండలంలోని 8,665 మంది రైతులకు 1.73 కోట్లు, కూడేరు మండలంలోని 9,782 మంది రైతులకు 1.96 కోట్లు, వజ్రకరూరు మండలంలోని 11,270 మంది రైతులకు 2.25 కోట్ల రూపాయలు జమ అయ్యాయని తెలిపారు.

## వలసల నివారణకు ఉపాధి హామీ పనులు కల్పించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు**

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న చెన్నరాయుడు

గ్రామాల్లో ఉపాధి కరువై వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతాల్లో పనుల కోసం వలసవెళ్లి ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోవడం, గాయపడటం జరుగుతోందని ప్రభుత్వం ప్రతి గ్రామంలోనూ ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని సీపీఐ అనుబంధ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెన్నరాయుడు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సంబంధించి అనేక నిబంధనలు ఉండటంవల్ల కూలీలు పనులు చేయడానికి ఆసక్తి చూపడం లేదన్నారు. ఉపాధి పథకం కింద ఇచ్చే కూలి రేటు గిట్టుబాటు కావడంలేదని పనులు చేసిన తరువాత వెంటనే కూలీ డబ్బులు చెల్లించడంలేదని వాపోయారు. ఇటీవల వజ్రకరూరు చెందిన 45 మంది కూలీలు మిరప కోతలకు పాల్తూరు గ్రామానికి బొలెరో వాహనంలో వెళుతూ ప్రమాదానికి గురై దాదాపు 30 మంది కూలీలు గాయపడటం జరిగిందన్నారు. గాయపడ్డ ప్రతి కూలీకు 5 లక్షల రూపాయల చొప్పున ప్రభుత్వం పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఉపాధిహామీ కూలిరేట్లు పెంచి కూలీలకు అవసరమైన పనిముట్లు అందించి ప్రతి గ్రామంలోనూ పనులు వెంటనే చేపట్టాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెన్నరాయుడు స్పష్టం చేశారు.

## విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదగాలి

**- ప్రధానోపాధ్యాయులు గోవిందరావు**

పెనుకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మాట్లాడుతున్న వక్తలు

విద్యార్థులు శాస్త్ర వేత్తలుగా ఎదగాలని ప్రధానోపాధ్యాయులు గోవిందరావు అన్నారు. బుధవారం పట్టణంలోని దర్గాపేట ఉర్దూ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సలా ఉద్దీన్, ఎంఈఓలు చంద్రశేఖర్, సుధాకర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటరామన్ భారత్‌కు చెందిన ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆయన రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. పారదర్శక పదార్థం గుండా కాంతి ప్రయాణించినప్పుడు, అది చెల్లా చెదురుగా ఉంటుంది. ఇది తరంగదైర్ఘ్యం, శక్తిలో మార్పులకు దారి తీస్తుంది. దీనినే రామన్ ఎఫెక్ట్ అంతారు అని వివరించారు. ఈ దినోత్సవం లక్ష్యం అని మండల విద్యాశాఖాధికారులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు నాజియా బేగం, అమీనా, ఫజలే ఖరీం, సుధాకర్, మల్లికార్జున, అబ్దుల్ హుస్సేన్, రఫిక్ అహ్మద్, అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వెటర్నరీ డాక్టర్ ఆకస్మిక మృతి

అగళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మృతి చెందిన డాక్టర్ ఫైల్‌ఫోటో

అగళి మండలంలో గత మూడేళ్ల క్రితం వెటర్నరీ డాక్టర్‌గా సేవలు అందించిన రాజన్న(52) గుండెపోటుతో బుధవారం తెల్లవారుజామున 5 గంటల ప్రాంతంలో మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం హిందూపురం, పశువుల డాక్టర్‌గా సేవలు అందిస్తూ కర్ణాటక రాష్ట్రం తుమకూరు జిల్లా శిర పట్టణంలో స్థిర పడ్డారు. మంగళవారం రాత్రి విధులు ముగించుకుని శిర పట్టణంలో తన ఇంటిలో భోజనం చేసి నిద్ర పోయారు. తెల్లవారుజాము గుండె పోటు రావడంతో ఇంటిలోనే మృత్యు ఒడిలోకి జారుకున్నారు. రాజన్న అకాల మృతికి బిజెపి సీనియర్ నాయకుడు వీర చిక్కప్ప, రైతులు నివాళులు అర్పించారు. అతని స్వగ్రామం రొల్ల మండలం నాగేపల్లి.

## లక్ష్మినరసింహ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

**- హాజరైన సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ**

ఉరవకొండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సీసీ నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న సర్పంచ్ మీనుగ లలిత, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ తదితరులు

పట్టణంలోని లక్ష్మినరసింహ కాలనీలో నూతన సిమెంటు రోడ్డు నిర్మాణానికి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ మీనుగ లలిత, ఎంబీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ జోగి వెంకటేష్, మాజీ ఎంపీపీ చందా చంద్రమ్మ బుధవారం భూమిపూజ చేశారు. గ్రామ పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులు 2 లక్షల రూపాయల వ్యయంతో స్థానిక బాలాంజినేయస్వామి ఆలయం వద్ద ఈ రోడ్డు నిర్మాణం చేపట్టారు. ఇక్కడ ఇదివరకు ఉన్న సిమెంటు రోడ్డు తగ్గులో ఉండటంతో భారీ వర్షం కురిసిన సమయంలో అక్కడ నీరు నిలిచిపోయి రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడటాన్ని గమనించి నూతన సిమెంటు రోడ్డును ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, నాయకులు జోగి భీమన , జోగి హనుమంతు, అమర్నాధ్, అంగదాల అంజి, రామిరెడ్డి, ప్రకాష్, శర్మస్, శ్రీనివాసులు, రంగప్ప, శర్మస్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేస్తున్న ఎస్ఐ

అగళి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



తనిఖీ చేస్తున్న దృశ్యం

అగళి ఎస్ఐ వీరేష్ తన సిబ్బందితో కలిసి పి.బ్యాడిగెర చెక్‌పోస్టు పరిధిలో కర్ణాటక ప్రాంతం ను ంచి వచ్చే వాహనాలను నిశితంగా తనిఖీ చేశారు. కొన్ని రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్ వెలువడే దృష్ట్యా కర్ణాటక ప్రాంతాల నుంచి అక్రమ మద్యం, గుట్కా, ఇతర నిషేదిత వస్తువులు అగళి మండలంలోకి తీసుకొస్తారన్న ఉద్దేశ్యంతో వాహనాలను తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఐ వీరేష్ తెలిపారు. అక్రమ మద్యం అక్రమ ఇసుక రవాణా, పేకాట, మట్కా, ఇలాంటి వాటిపై ఉక్కుపాదం మోపుతామని ఎస్ఐ ఈ సందర్భంగా హెచ్చరించారు.

## రెండున బహిరంగ వేలంకు టెండర్లకు అర్జీలు స్వీకరణ

మడకశిర టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

ఆర్తిక వనరుల సమీకరణలో భాగంగా 2024-25 సంవత్సరానికి సంబంధించి నగర పంచాయితీ పరిధిలోగల మడకశిర పట్టణంలోని దినసరి, వారపు సంతల నుంచి సుంకం వసూలు చేసుకొనే నిమిత్తం బహిరంగ వేలంను నిర్వహిస్తున్నట్లు పంచాయితీ కమిషనర్ రంగస్వామి తెలిపారు. అదే విధంగా బస్టాండ్ ఖాళీ ప్రదేశము అంకంపల్లి చెరువు వద్ద ఉంటున్న చింతల సహాయం వేలాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బహిరంగ వేలంలో పాల్గొనదలిచిన గుత్తేదారులు మార్చి రెండో తేదీన ఉదయం 11 గంటల సమయంలో నగర పంచాయితీ కార్యాలయంలో కమిషనర్ రంగస్వామిని లేదా సంబంధిత రెవెన్యూ ఇన్స్‌పెక్టర్‌ను సంప్రదించి డిపాజిట్ నగదును చెల్లించి, వేలకు సంబంధించి అనుమానాలను అడిగి తెలుసుకుని నివృతం చేసుకొని బహిరంగ వేలంలో పాల్గొనాలని సూచించారు.

## సజావుగా సుంకం వేలం నిర్వహణ

గుత్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



వేలం నిర్వహిస్తున్న మున్సిపల్ కమిషనర్

గుత్తి మున్సిపల్ పరిధిలోని దినసరి మార్కెట్, ఆర్టీసి బస్టాండ్, జంతువధశాల సుంకం వసూళ్లకు బుధవారం కమీషనర్ శ్రీనివాసు లు ఆధ్వర్యంలో నిర్వహించిన వేలం సజావుగా కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపాలిటీకి గత ఏడాది కంటే 8500 రూపాయల ఆదాయం వచ్చింది. దినసరి మార్కెట్ సుంకం వసూళ్లకు రఫిక్ అనేవ్యక్తి 19లక్షల రూపాయలకు వేలంపాడగా జంతు వధశాల సుంకం వసూళ్లకు షాషావలి 27,500 రూపాయలకు వేలం పాడారు. ఈకార్యక్రమంలో మేనేజర్‌మురళీధర్, ఆర్ఐలుషెక్షావలి, రామాంజినేయులు, ఆర్ఓ వెంకటరెడ్డి, బిల్ కలెక్టర్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల నాకాబంది

గుత్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పోలీసులు సోదాలు చేస్తున్న దృశ్యం

పట్టణంలోని ఎస్‌సి కాలనీలో బుధవారం సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐ నబీరసూల్, సిబ్బంది నాకా బంది నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌సి కాలనీలో పాతనేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల గృహాల్లో సోదాలు గావించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేదిలేదని ఎస్ఐ హెచ్చరించారు. ప్రవర్తన మార్చుకుని శాంతియుతంగా జీవించాలని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు ఆజాద్, మాణిక్యం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఐక్యతతోనే ఎస్‌సి వర్గీకరణ సాధ్యం - మందకృష్ణమాదిగ

గుత్తి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మాదిగలు ఏకతాటిపై ఐకమత్యంగా ఉద్యమించినప్పుడే ఎస్‌సి వర్గీకరణ సాధ్యపడుతుందని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ స్పష్టం చేశారు. స్థానిక సితార ఫంక్షన్‌హాల్‌లో బుధవారం జిల్లా స్థాయి ఎంఆర్‌పిఎస్ కార్యకర్తల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వం వర్గీకరణకు సానుకూలంగా అసెంబ్లీలో తీర్మానం చేసిందని, ప్రధాని నరేంద్రమోడి వర్గీకరణకు చొరవ చూపారన్నారు. దళితుల సామాజిక, ఆర్థిక అసమానతలు తొలగేరీతిన వర్గీకరణకు సహకరించే రాజకీయ పార్టీలకు భవిష్యతులో ఎంఆర్‌పిఎస్ సహకరించే అవకాశాలను పరిశీలిస్తామన్నారు. ఎస్‌సి వర్గీకరణ సాధించడమే ఎంఆర్‌పిఎస్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. అనంతరం మంద్రకృష్ణ మాదిగను పలువురు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌చార్జ్ గుండాల ఈశ్వరయ్య, జిల్లా అధ్యక్షులు గోపాల్, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు కదిరప్ప, నరసింహులు, ఎఐఎఫ్ నాయకులు శంకర్, గంగాధర్, పెద్దిరాజు, ఆదినారాయణ, స్థానిక నాయకులు సునీత, సత్యనారాయణ, తురకపల్లి వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



మందకృష్ణమాదిగ మాట్లాడుతున్న దృశ్యం

## వైసీపీ నుంచి 13 కుటుంబాలు టిడిపిలోకి చేరిక

రొద్దం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



పార్టీలోకి సాదరంగా ఆహ్వానిస్తున్న సవిత

మండల పరిధిలోని నల్లూరు ఎస్సీ కాలనీలో నల్లూరు నాగరాజు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ నుంచి తేదేపాలోకి 13 కుటుంబాలను సవితమ్మ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం సవిత మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్ర వ్యాప్తగా వైసీపీని వారు చేసే ఆకృత్యాలను భరించలేక తండోపతండాలుగా తేదేపా పార్టీలోకి చేరికలు జరుగుతున్నాయని ముందుగా రొద్దం మండంలో నల్లూరు గ్రామంలో 13 కుటుంబాలు పార్టీలోకి రావడం శుభసూచకం మన్నారు. తేదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు చాలా బాగున్నాయి అన్న ఉద్దేశ్యంతో ఎక్కడికి వెళ్లినా మంచి స్పందన వస్తోందని ఇవే కాకుండా మహిళలకు యువతకు రైతులకు మరిన్ని పథకాలు మేనిఫెస్టోలో పెట్టడం జరుగుతుందని రాబోవు రోజుల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా చేసుకుంటే పిల్లల భవిష్యత్తురాష్ట్ర భవిష్యత్తు స్వర్ణాంధ్రప్రదేశ్‌గా రూపుదిద్దుకుంటుందని తెలియజేసింది. గ్రామాల్లో సమన్వయంతో పని చేసే పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు మాజీ సర్పంచులు గంగన్న గోపాల్‌నాయకులు హనుమంతరాయుడు లింగప్ప, కృష్ణప్ప, తిరుపాల్‌నాయుడు తదితరులు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గీత కార్మికుల జీవనోపాధిని దెబ్బతీయడమేనా వైసిపి లక్ష్యం

**- ఈత చెట్లను ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్‌కేసులు నమోదు చేయాలి - నియోజకవర్గ తేదేపా అభ్యర్థి సవిత**

రొద్దం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కంచి సముద్రం గ్రామ సమీపంలో ఉన్న చెరువు లోనే వందల ఈత



గీత కార్మికులతో మాట్లాడుతున్న తేదేపా అభ్యర్థి సవిత



చెట్లను కొందరు అక్రమంగా ఎక్స్‌కవె టర్ సాయంతో తొలగించి భూమిని ఆక్రమించి ఈత చెట్లను కాల్చి వేశారు. ఈ సంఘటనపై పెనుకొండ నియోజకవర్గం తేదేపాఅభ్యర్థి సవిత సంఘటనస్థలానికి వెళ్లి గీత కార్మికులకు జరిగిన అన్యాయంపై మండి పడటం జరిగింది. ఈ సందర్భంగా సంఘటన స్థలంలో పాత్రికేయులతో మాట్లాడుతూ.. కుల వృత్తితో జీవనం సాగిస్తున్న గీత కార్మికులకు సైతం అధికార పార్టీ వైసీపీ వదలడం లేదని వారికి కేటాయించిన భూములను సైతం కబ్జా చేసేందుకు పన్నాగం వేశారని వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత చెరువులు కుంటలు పేదవారి బూములు ఇక్కడ అక్కడనే తేడా లేకుండా ఇష్టారాజ్యంగా దురాక్రమణలు చేస్తున్నారని మంత్రి ఉషాశ్రీచరణ్ వీరికి ప్రోత్సహించే ఇలాంటి పనులు చేస్తున్నారని వైసీపీ ప్రభుత్వానికి దాచుకోవడం దోచుకోవడమేలక్ష్యంగా పేదవారికడుపు కొడుతున్నారని ప్రజలు అంతాగమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని ఆక్రమణ జరిపి ఈత చెట్లను కాల్చి వేసిన వారిని వెంటనే అధికారులు తగిన చర్యలు తీసుకుని నష్టం జరిగిన గీత కార్మికులకు వెంటనే న్యాయంచేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాధవనాయుడు, టైలర్ ఆంజినేయులు, సర్పంచు మంజు, నరసింహులు, హనుమంతరాయుడు, తిరుపాల్‌నాయుడు, సిద్దన్న, నష్టపోయిన గీత కార్మికులు, తేదేపా కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి నరేంద్రమోడీ పెద్దపీట-తలుపుల గంగాధర్

మడకశిర ఫిబ్రవరి 28 ప్రభాతవార్త;



మాట్లాడుతున్న తలుపుల గంగాధర్ చంద్రశేఖర్ కేశవరెడ్డి

రైతులు సంక్షేమానికి నరేంద్రమోడీ పెద్దపీట వేశారని మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్ పిఏసీ బోర్డు మెంబర్ తలుపుల గంగాధర్ కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చంద్రశేఖర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. పట్టణంలోని పెనుకొండ రోడ్డులోని సుకన్య ఆసుపత్రి ఆవరణంలో బుధవారం కిసాన్ మోర్చా జోనల్ ఇంఛార్జ్ చంద్ర శేఖర్ ఆధ్వర యంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నరేంద్రమోడీ మహారాష్ట్రలోని యావత్మాలు జిల్లా నుంచి ఈరోజు 10కోట్ల మందికి రూపాయలు 21వేల కోట్లను రైతుల అకౌంట్లలోకి 16వ విడత కిసాన్‌సమ్మాన్ నిధిని జమచేసిన సందర్భంగా నరేంద్రమోడీకి ధన్యవాదా లను తెలియజేశారు. జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కేశవరెడ్డి, కిసాన్ మోర్చా అసెంబ్లీ ఇంఛార్జ్ డాక్టర్ కెఆర్‌వి,గుప్తా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా రూపాయలు 21 వేల కోట్లను రైతుల అకౌంట్లలోకి మోడీ బటన్ నొక్కి జమ చేశారన్నారు. మడకశిర నిమోజకవర్గంలోని 40222 మంది రైతులకు రూపాయలు 80444000లు, అలాగే దేశవ్యాప్తంగా ప్రతి గ్రామ పంచాయతీలో కూడా ఇదివరకు లబ్ది చేకూరని లబ్దిదారులకు వికసిత్ భారత్ కార్యక్రమంలో ప్రజల వద్దకే అధికారులను పంపి లబ్దిదారులను గుర్తించడం జరిగిందన్నారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలోని కొడికొండ చెక్‌పోస్టు నుండి శిర హైవే వరకు రూపాయలు 1100 కోట్లతో రహదారి నిర్మాణం జరిగిందన్నారు.ఆయుష్మాన్ భారత్ కార్డు గురించి వివరించి ఐదు లక్షల రూపాయల వరకు చికిత్సకు ఉపయోగపడుతుందని ఈకార్డును దేశవా వ్యాప్తంగా అందరు ఉపయోగించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఆర్ హనుమంతరాయప్ప, విక్టోరియారాణి, చిదానందనాయుడు, దొడ్డరంగేగౌడు, నాగరాజు, సుబ్బరాయుడు, లక్ష్మీనారాయణ, కోడిపల్లి రవీంద్ర, హనుమంతరాజు, శివకుమార్, పాతప్ప, రమేష్, బసవయ్యగౌడు, ఎస్ఎన్,హనుమంతు, శ్రీకాంత్, నారాయణప్ప, భానుదాస్, విరూపాక్షి, రమేష్, శ్రీధర్‌రెడ్డి, రవీంద్ర, నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



సైన్స్ పరికరాలను ప్రదర్శిస్తున్న దృశ్యం

**గుడిబండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో మండల విద్యాశాఖ అధికారి గంగప్పఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ భౌతికశాస్త్ర పరిశోధకుడు చంద్రశేఖర్ వెంకటరామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్ కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒకటవ తరగతి నుంచి 5 వ తరగతి విద్యార్థులకు సైన్స్ పరికరాలను ప్రదర్శించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల రెండవ విద్యాధికారి రవికుమార్, మండల పరపిపాలన అధికారి నారాయణప్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముద్దు ఎమ్మెల్యే అభ్యర్థి సునీల్‌కుమార్ వద్దు

**- జడ్పీటిసి ఉమేష్, నియోజకవర్గ మండల కన్వీనర్లు డిమాండ్..**



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేస్, 5 మండలాల కన్వీనర్లు

మడకశిర టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

గడిచిన ఐదు సంవత్సరాలుగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా పాలక, ప్రతిపక్ష నేతలతో జతకట్టిన స్వపక్ష నేత తనయుడు డాక్టర్ సునీల్‌కు అభ్యర్థిగా పార్టీ ప్రకటించడాన్ని తాము తీవ్రంగా ప్రతిఘటిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ గుండుమల వర్గం తెలుగు తమ్ముళ్లు పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని బాలాజీ నగర్‌లో ఉంటున్న పార్టీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పార్టీ అధిష్టానం డాక్టర్ సునీల్‌కు అభ్యర్థిత్వన్ని కట్టిపెట్టడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు ముద్దు అభ్యర్థి సునీల్‌కుమార్ వద్దు అంటూ నినాదాలు చేశారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఓటమిపాలైన అప్పటి అభ్యర్థి ఈరన్న నేటి వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూ వచ్చారని వారు ఆరో పించారు. అతేకాకుండా పాలకపక్ష ఎమ్మెల్యేతోను ప్రతిపక్ష పార్టీ స్థానిక కీలక నేతను నేటికీ సఖ్యతగా మెరుగుతూ వచ్చారని వారు ఆరోపించారు. ముఖ్యంగా నియోజకవర్గంలో అధికార వైకాపా పార్టీ శ్రేణుల అరాచకాలు పేట్రేగి పార్టీ శ్రేణులపై కేసులు నమోదవుతున్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న నోరు మెదపక పోవడం పార్టీతో కూడా సంబంధాలు అంటీ అంటనట్టుగా ఉంటూ రావడం అందరికీ తెలిసిందే అన్నారు. అయితే 2019 ఎన్నికల అనంతరం పార్టీ ఓటమి చెందిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి నియోజకవర్గంలో పెద్దదిక్కుగా ఉంటూ ఎప్పటికప్పుడు వైకాపా అరాచకాలను ఎండగడుతూ పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన పార్టీని బలోపేతం చేసుకుంటూ పార్టీ అనుబంధ సంఘాలను ఏర్పాటు చేసి, పార్టీ అధిష్టానం ఆదేశించిన పార్టీ కార్యక్రమాలను లక్ష్య దిశలు పరుగులెట్టించి రాష్ట్రస్థాయిలో ప్రశంసలుఅందుకునేలా చేశారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో పార్టీలోను, పార్టీ క్యాడర్‌లోను బలమైన తిరుగులేని నాయకుడిగా ఖ్యాతి గడించిన గుండుమల తిప్పేస్వామితో అభ్యర్థిత్వం విషయంలో అధిష్టానం సమీక్షించకుండా, పార్టీ క్యాడర్‌తో అభిప్రాయ సేకరణ లేకుండా పార్టీ అధినేత సర్వే మాటును ఏ మాత్రం క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్ బలంలేని మాజీ ఎమ్మెల్యే ఈరన్న తనయుడు డాక్టర్ సునీల్‌కుమార్‌కు అభ్యర్థిత్వం కట్టబెట్టడాన్ని తప్పుపడుతున్నామన్నారు. ఇప్పటికే సునీల్ అభ్యర్తిత్వాన్ని నిరశిస్తూ నియోజకవర్గంగా పార్టీలో వివిధ విభాగాలలో పార్టీ పదవుల్లో ఉంటున్న శ్రేణులు ఇప్పటికే రాజీనామా చేశారని వారి సందర్భంగా గుర్తు చేశారు. సునీల్ అభ్యర్థిత్వం విషయంలో పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. సునీల్ అభ్యర్థిత్వంలో మార్చని పక్షంలో నియోజకవర్గంలో పార్టీ విజయవకాశాలను చేజేతుల కోల్పోవాల్సిన పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగళి మండలం జడ్పిటిసి ఉమేష్, పట్టణ అధ్యక్షుడు మనోహర్, గ్రామీణ కన్వీనర్ లక్ష్మినారాయణ, గుడిబండ మండల కన్వీనర్ మద్దనకుంటప్ప, రొళ్ల మండల కన్వీనర్ దాసిరెడ్డి, అమరాపురం మండల కన్వీనర్ గణేష్, అగళి మండల కన్వీనర్ కుమార్ స్వామి, తదతరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సమయం దగ్గరపడుతోంది.. అందరం చురుకుగా పని చేయాలి

రామగిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ఎన్నికల సమయం సమీపిస్తుందని మనందరం సమిష్టిగా పనిచేసి టిడిపిని అధికారంలోకి తీసుకువద్దామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. బుధవారం మంలంలోని వెంకటాపురంగ్రామంలో మండల నాయకులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, బూత్ కన్వీనర్లు, సాధికార సారధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ.. టిడిపికి కార్యకర్తలే బలమైన పట్టుకొమ్మలని వారే పార్టీకి ముఖ్యమన్నారు. గ్రామాలలో ఇంటింటికి వెళ్లి చంద్రన్నను ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను తెలియజేస్తూ ఈ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు ఎంత మందికి వచ్చాయి, ఎంత లబ్ది చేకూరింది. ఎంత నష్టపోయారో తెలియజేయాలన్నారు. ముఖ్యంగా అభివృద్ధి ఎక్కడైనా ఉందా అవినీతి, దౌర్జన్యాలు పెరిగి పోయాయన్నారు. దీనిని ప్రజలందరూ గమనించాలని తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు కుంటిమద్దిరంగయ్య, మండల కన్వీనర్ సుధాకర్, సీనియర్‌నాయకుడు రామ్మూర్తినాయుడు, ప్రధాన కార్యదర్శి మారుతీ ప్రసాద్, తెలుగుయువత శ్రీధర్‌నాయుడు, బైటిన్ సురేంద్ర, మాదాపురం శంకర్, పోతన్న, పరందామ, నసనకోట ఎంపిటిసి శ్రీనివాసులు, షణ్ముక, రాము, వెంకటరాముడు పాల్గొన్నారు.

## ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి

**-బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజినేయులు**

గుంతకల్లు టౌన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న కొలిమి రామాంజినేయులు

పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కొలిమి రామాంజినేయులు అన్నారు. బుధవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించి మీడియాతో మాట్లాడారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందికొరత వల్ల పేదలకు సరైన వైద్యం అందడం లేదన్నారు. అంతేకుకాకుండా ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల వైద్యులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఆసుపత్రిలో మౌళిక వసతులు పూర్తి స్థాయిలో లేకపోవడంతో రోగులకు ఇబ్బందులు తప్పడంలేదన్నారు. ఆసుపత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 15 కోట్ల నిధులు మంజూరు చేసినా పనులు పూర్తికాలేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వైద్యుల కొరతతో పాటు ఆసుపత్రిలో రోగులకు మౌళిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగన్న, సత్యం రంగయ్య, రంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం



విద్యార్థులతో బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు

**గుడిబండ, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :** గుడిబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రిజర్వ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ రమణకుమార్, గుడిబండ కెనరాబ్యాంకు మేనేజర్ లోకనాథ్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గోవిందప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బ్యాంకింగ్ అవసరాలు, డిజిటల్ బ్యాంకింగ్‌పై క్విజ్ పోటీలు నిర్వహించి, విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కెనరా బ్యాంక్ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

05ATP28_05ATP28.qxd 28-02-2024 PM 11:53 Page 1



# .ప్రజల కోసం ఆలోచించే నాయకుడు కందికుంట

## - ఎన్నికల ప్రచారంలో కందికుంట యశోధ దేవి

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

.ప్రజల కోసం ఆలోచించే నాయకుడు కందికుంట వెంకట ప్రసాద్ అని అలాంటి వ్యక్తికి ఓటు వేసి గెలిపిస్తే.. ప్రజా సంక్షేమంతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతారని కందికుంట యశోధ దేవి తెలిపారు. బుధవారం పట్టనంలోని 23వ వార్డులో తెలుగుదేశం పార్టీ శ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేటప్టబోయే అభివృద్ధి కార్యక్రమాలతోపాటు ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఎన్నికల్లో కందికుంట వెంకటప్రసాద్‌కు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్ పేరుతో అధికారంలోకి వచ్చిన వైకాపా ఇచ్చిన హామీలను విస్మరించి మరోసారి మోసం చేడయానికి ప్రజల వద్దకు వస్తున్నారని, వైకాపా ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తి స్థాయిలో గమనించి తగిన బుద్ది చెపాల్సని విజ్ఞప్తి చేశారు. వైకాపా పాలనలో అన్ని వర్గాలు కష్టాలు పడుతున్నారని, వారందరికీ సమన్యాయం జరగాలంటే తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమన్నారు. చంద్రబాబునాయుడు ముందు చూపుతో దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అధికారంలో చేపట్టిన జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి చేపట్టకపోగా ఉన్న కార్యక్రమాలను పట్టించుకోకపోవడంతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఏ స్థాయిలో ఉందో తెలపలేని స్థితిలో వైకాపా ప్రభుత్వం ఉండటం దౌర్భాగ్యమన్నారు. గత టిడిపి హయాంలో చెర్లోపల్లికి నీరు తీసు కొచ్చి మున్సిపాలిటీకి కేటాయించిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుందన్నారు. పుంగనూరుకు నీరు తరలించే క్రమంలో ఈ ప్రాంతానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. తలుపుల, గాండ్లపెంట, ఎన్‌పికుంట మండలాల రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నీరు లేక వారు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతం అన్నారు. రైతులకు హంద్రీనీవా జలాలు అందజేయకుంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఇప్పటికే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టంగా ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. చంద్రబాబునాయుడతోనే రాష్ట్రానికి మంచి భవిష్యత్తు ఉంటుందని, వచ్చే ఈ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అంతుకు ముందు వార్డు పరిధిలోకి రాగానే కందికుంట యశోధ దేవికి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు ఆరు గ్యారెంటీల గురించి వివరిస్తున్న కందికుంట యశోధ దేవి

## ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్‌సిపి విజయం సాధించాలని కదిరి పట్టణంలోని 24వ వార్డులో బుధవారం సాయంత్రం వైఎస్ఆర్‌సిపి యువ నాయకులు సమీర్‌ఖాన్ ఆధ్వర్యంలో కదిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మగ్బుల్, రాష్ట్ర సీఈఓ సభ్యులు పూల శ్రీనివా సరెడ్డి, మున్సి పల్ కౌన్సిలర్లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ వార్డులోని ప్రతి గడపకు వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ మరోసారి వైఎస్ ఆర్‌సిపి అధికారం చేపట్టేందుకు ప్రతి ఒక్కరు సహకరించి ఎన్నికల్లో ఎమ్మె ల్యే అభ్యర్థి ఆయన నాకు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంత మ్మకు రెండు ఓట్లు వేసి మరోసారి వైఎస్ఆర్‌సిపి ఆశీర్వదించాలని కోరారు. సంక్షేమంతో పాటు అభివృద్ధిని రాష్ట్ర ప్రజలకు అందించే ఏకైక ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మో హన్ రెడ్డి మాత్రమేనని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఈసందర్భంగా వార్డులో ఏర్పాటు చేసిన సమావేశంలో 50 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోఆప్షన్ మెంబర్ బాబాజాన్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, మున్సిపల్ కౌన్సిలర్లు, స్థానిక వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు, వార్డు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న సమన్వయ కర్త మక్బుల్ అహ్మద్

## విఆర్‌ఓ మృతి

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండలంలోని తంగేడుకుంట గ్రామానికి చెందిన విఆర్‌ఓ శివప్ప(48) మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందాడు. విఆర్‌ఓ శివప్ప గత కొంత కాలంగా గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. శివప్ప మృతి పట్ల చింతిస్తూ తహశీల్దార్ ఖాజాబీ, డిప్యూటి తహశీల్దార్ జాకీర్‌హుసేన్, ఆర్ఐ నాగేంద్ర, సిఓ విశ్వనాథరెడ్డి, జూనియర్ అసిస్టెంట్ భరత్‌కుమార్, విఆర్‌ఓలు గంగాద్రి, ఆంజనేయులు, కేవి రమణ, ఆర్ వెంకటరమణ, నరసింహులు, సుధాకర్, శ్రీలత, లోకేశ్వరమ్మ, నాగరాజుతో పాటు విఆర్‌ఏ రంగప్ప, సుమలత తదితరులు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించి శివప్పతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. విఆర్‌ఓ శివప్ప మృతి చెందడం బాధాకరం అని ప్రభుత్వం ఆ కుటుంబానికి బాటసగా నిలుస్తుందని తహశీల్దార్ హామీ ఇచ్చారు.



శివప్ప (ఫైల్ ఫోటో)

## సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా మండెం రవికుమార్‌రెడ్డి

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలో నల్లచెరువు మండలకేంద్రానికి చెందిన మండెం రవికుమార్‌రెడ్డిని వైఎస్ఆర్‌సిపి సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం కదిరి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త బిఎస్ మక్బుల్‌ని పార్టీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞ తలు తెలిపారు. తన ఎంపికకు సహక రించిన కదిరి వైసీపీ సమన్వయకర్త, మున్సిపల్ చైర్‌పర్సన్ పరికి నాజి మున్నీసా సాధిక్, పూల మాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్స్‌సర్పంచు రమణరెడ్డి, ఒరువాయి నరసింహారెడ్డి, ఆనంద్‌రెడ్డి, వెంకటరెడ్డి, వెంకట శివారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రత్న శేఖర్‌రెడ్డి, ఖాదర్ వలీ, బేకరి సాబ్, నరేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



మక్బుల్ అహ్మద్, పరికి సాధిక్ పూల మాలతో సన్మానిస్తున్న రవీందర్‌రెడ్డి

## రైతు సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం

### - నియోజకవర్గ సమన్వయ కర్త మగ్బుల్ అహ్మద్

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రైతు సంక్షేమమే వైకాపా ప్రభుత్వ లక్ష్యమని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త బిఎస్. మగ్బుల్ పేర్కొన్నారు. బుధవారం రూరల్ మండల పరిధిలోని పట్నం గ్రామం వద్ద హంద్రీనీవా కాలువపై గేట్లు ఎత్తి రెండు మండలాలకు కృష్ణ జలాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో హంద్రీనీవా కాలువ ద్వారా అన్ని చెరువులకు నీరు అందిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



హంద్రీనీవా జలాలను విడుదల చేస్తున్న మగ్బుల్ అహ్మద్

## దాతల కోసం కిడ్నీ, లివర్ బాధితుడి ఎదురుచూపు

తనకల్లు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీకటిమానిపల్లి గ్రామానికి చెందిన నారాయణ అలియాస్ గడ్డం నారాయణ ప్రస్తుతం కిడ్నీ, లివర్ వ్యాధితో బాధపడుతున్నారు. ప్రతివారం డయాలసిస్ చేయించుకోవడానికి అన్నమయ్య జిల్లా లోని మదనపల్లికి వెళ్ళి చికిత్సలు చేయించుకుంటున్నారు. ఇటీవల తన కుమారునికి ఆరోగ్యం సరిగా లేకపోవడంతో అందినకాడికి బంధువులు,స్నే హితులు వద్ద అప్పులు చేసి వైద్యం చేయించారు. ఇంతలోనే తన ఆరోగ్య పరిస్థితి కూడా క్షీణించచడంతో ఏమి చేయాలో దిక్కుతోచక దాతల సహాయం కోసం ఎదురుచూస్తున్నారు.



నారాయణ ఫైల్‌ఫోటో

బాధితుడు గడ్డం నారాయణ గత 30 సంవత్సరాలుగా మండలంలో ప్రజా సమస్యలే ధ్యేయంగా పనిచేశారు, ముఖ్యంగ దళిత ఉద్యమమే ఊపిరిగా జిల్లా వ్యాప్తంగా గుర్తింపు పొందారు. తనకల్లు మండంలో దళితులకు ఏ సమస్య వచ్చినా తన సమస్యగా భావించి సమస్య పరిష్కారానికి పోరాటాలు చేశారు. కత్తి పద్మారావు, వరవరరావు, కంచె ఐలయ్య, మందకృష్ణ మాదిగ లాంటి ఎందరో వ్యక్తులతో కలిసి పనిచే శారు. మందకృష్ణ మాదిగ లాంటి ఎందరో వ్యక్తులతో కలిసి పనిచేశారు. మందకృష్ణ మాదిగ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన దండోరా ఉద్యమయంలో భాగస్వాములయ్యారు. అంబెద్కర్ ఆశయ సాధన కోసం కృషి చేశారు. అంబెద్కర్ బాటలోనే విద్యతోనే ఏదైనా సాధించవచ్చన్న నమ్మకంతో ఆర్‌డిటి,జనజాగృతి లాంటి స్వచ్ఛంద సంస్థలలో జీవనోపాధి కోసం పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులు చేశారు. తనకల్లు మండలం ఉద్యమాలకు పుట్టినిల్లుగా మారింది, ఎక్కడా రాజీపడకుండా నమ్మిన సిద్దంతం కోసం పనిచేశారు. ఎందరికో మాట సహాయం, ఉద్యమ స్ఫూర్తిగా సహాయం అందించిన నారాయణ ప్రస్తుతం ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తుండటం బాధాకరం. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు మందుకు వచ్చి నారాయణ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడడం కోసం సహాయం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు.

## విఆర్‌ఓ శివప్ప కుటుంబాన్ని పరామర్శించిన పల్లె

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండలంలోని తంగేడుకుంట గ్రామానికి చెందిన విఆర్‌ఓ శివప్ప కుటుంబాన్ని బుధవారం మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరామర్శించారు. టిడిపి మండల కన్వీనర్ జయప్ప, నాయకులు చౌట కిష్టలు శివప్ప ఇతర నాయకులతో కలసి వెళ్లి శివప్ప మృతికి గల కారణాలను పల్లె అడిగి తెలుసుకున్నారు. భౌతికకాయంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శివప్ప అనారోగ్యంతో అకాలంగా మృతి చెందడం చాలా బాధకరం అన్నారు. విఆర్‌ఓ శివప్ప కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని పల్లె ప్రభుతాన్ని డిమాండ్ చేశారు. అంతకు ముందు అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకుడు ఈశ్వరయ్య కుమారుడికి వివాహం జరిగడంతో నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు టిడిపి కార్యకర్తలను పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం అందచేశారు. పల్లె వెంట స్థానిక నాయకులు బిళ్లూరు శ్రీనివాసులు, డ్రిప్పు నాగరాజు తదితరులు ఉన్నారు.



శివప్ప కుమారున్ని ఓదార్చుతున్న పల్లె

## సైన్స్ ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మక మార్పులు

### - సైన్స్ దినోత్సవంలో ఏంఈఓ రమణ

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : విద్యార్థుల్లో సృజనాత్మక మార్పులకు సైన్స్ మరియు దాని అనువర్తనాలు దోహదం చేస్తాయని మండల విద్యాధికారి రమణ విద్యార్థులకు తెలియచేశారు. బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విదా ్యర్థులు పలు విధమైన పరికరాలతో వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ... మన జీవితాలను సరళతరం చేయడానికి అహర్నిశలు శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి, జీవ మనగడలో సాంకేతిక అభివృద్ధికి శాస్త్రవేత్తలు చేస్తున్న ప్రయత్నాలను గుర్తించడానికి ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. సైన్స్ మన దైనందిన జీవితంలో ఎన్నో మార్పులకు శ్రీకారం చుట్టింద న్నారు. మానవ సంక్షేమంలో శాస్త్రవేత్తల కృషి విజయాలను గుర్తించడం సైన్స్ దినోత్సవం లక్ష్యం అన్నారు. అనంతరం ఉత్తమ సైన్స్ పరికరాలను ప్రదర్శించిన విద్యార్థుకు బహుమతులను ప్రధానం చేశారు.



నీటి కాలుష్యంపై ప్రజెంటేషన్ ఇస్తున్న విద్యార్థిని సుహానా

## రెయిన్‌బో పాఠశాలలో సైన్స్ ఫేర్

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : స్థానిక రెయిన్‌బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బుధవారం సైన్స్ ఫేర్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు పలు వైజ్ఞానిక పరికరాలను ప్రదర్శించారు. వాటర్ ప్యూరిఫికేషన్, ట్రాఫిక్ సిగ్నల్స్, ఎలక్ట్రిక్ సర్క్యూట్స్, బాటిల్ రాకెట్, బెలూన్ రాకెట్‌లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఎంఈఓ రమణ ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను చేపట్టిన వైజ్ఞానిక ప్రదర్శనను తిలకించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందచే శారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుం టున్నామన్నారు. చంద్రశేఖర్ వెంకట రామన్ రామన్ ఎఫెక్ట్ కనుగొన్నా రన్నారు. పారదర్శక పదార్థం గుండా కాంతి ప్రయాణించినప్పుడు అది చెల్లాచెదురుగా ఉంటుంది. ఇది తరంగ దైర్ఘ్యం మరియు శక్తిలో మార్పులకు దారితీస్తుందన్నారు. దీనినే రామన్ ఎఫెక్ట్ అంటారన్నారు. భౌతిక శాస్త్రంలో ఆయన చేసిన విశేష కృషికి గాను 1930లో రామన్‌కు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి లభించిందని విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు జయసింహారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



విద్యార్థులు రూపొందించిన సైన్స్ పరికరాలను పరిశీలిస్తున్న ఎంఈఓ

## ఘనంగా నేషనల్ సైన్స్‌డే

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

రూరల్ మండల పరిధిలోని హరీష్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సోలార్‌లైట్లు, వర్షపు నీరు ఏ విధంగా నిల్వ చేయాలి, సురక్షిత నీరు ఆటోమేటిక్ లైట్స్, మైక్రోస్కోప్, డిసి మోటార్స్, వాటర్ సైకిల్ తదితర ప్రాజెక్టు నమూనాలను తయారు చేశారు. విద్యార్థులు తయారు చేసిన నమూనాలను ప్రిన్సిపాల్ ఎంఎస్.కిరణ్ పరిశీలించారు. సైన్స్‌పై విద్యార్థులు మంచి అవగాహన పెంపొంతించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న హరీష్ స్కూల్‌కరస్పాండెంట్

# రాయలచెరువులో ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం

యాడికి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని రాయలచెరువు గ్రామంలోని న్యూ వికాస్ ఇంగ్లీష్ మీడి యం పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐ నాగార్జునరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సివి రామన్ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు తయారు చేసిన హైడ్రో ఎలక్ట్రిసిటీ ప్రాజెక్ట్, జూపార్కు, స్మార్ట్ సిటీ, ఫుడ్ జర్నీ, రైన్ వాటర్ హార్వె స్టింగ్, గ్లోబల్ వార్మింగ్, ట్రైప్స్ ఆఫ్ హౌసెస్, చంద్రయాన్, బటర్‌ఫ్లై లైఫ్ సైకిల్, ఆర్గానిక్ ఫామింగ్, తదితర నమూనాల గురించి విద్యార్థులు సిఐ నాగార్జునరెడ్డితో పాటు హాజరైన తల్లి దండ్రులకు వివరించారు. విద్యార్థుల సృజనాత్మకతను సిఐ అభినందించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ 1928 ఫిబ్రవరి 28వతేదీన రామన్ ఎఫెక్ట్ కనుగొన్నందుకు ఆయనకు నోబె ల్ బహుమతి ప్రదానం చేశారన్నారు. అందు కోసం ప్రతి ఏడాది ఫిబ్రవరి 28వతేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం జరుగుతోందని ఆయన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ సభ్యులు భీమలింగప్ప, సత్య నారాయణ, ఇస్మాయిల్, మరళీ కృష్ణ, తల్లి దండ్రులు నరసింహారెడ్డి, రాజా, వెంకటనారాయణ, బాలరంగడు, శివ, కరస్పాండెంట్ రామకృష్ణ, ఉపా ధ్యాయులు అనిత, గీత, రమాదేవి, అమల, జాహ్నవి, అయేషా, షకీలా, సునీత, మనీషా, రవి, తదిరులు పాల్గొన్నారు.



విద్యార్థులు తయారు చేసిన ఉపగ్రహ నమూనా



హైడ్రో ఎలక్ట్రిసిటీ డ్యామ్ నిర్మాణ నమూనా



సిఐ నాగార్జునరెడ్డిని సత్కరిస్తున్న పాఠశాల కరస్పాండెంట్ రామకృష్ణ

## వివాహ వేడుకలకు హాజరైన సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణంలో బుధవారం జరిగిన పలు వివాహ వేడుకలకు యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభా కాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా రూరల్ పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో శ్రీనునాయక్ నూతన గృహప్రవేశానికి సాయిప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.



వరునితో సాయిప్రతాప్‌రెడ్డి

## ఘనంగా జాతీయ సైన్స్‌దినోత్సవం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పట్టణంలోని విజయనగర్ కాలనీలో వున్న పద్మవాణి హైస్కూల్‌లో బుధవారం పాఠశాల కరస్పాండెంట్ జి.నాగపేరయ్య ఆధ్వర్యంలో జాతీయ సైన్స్‌దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఇఒ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సైన్స్ ఎగ్జిబిషన్‌ను ఎంఇఒ ప్రారంభించారు. 1 నుండి 9వతేదీ వరకు విద్యార్థులు దాదాపు వంద నమూనాలను ప్రదర్శిస్తూ వాటి గురించి విశ్లేషించడం అందరిని అబ్బురపరిచింది. ఇందులో కిడ్నీ వర్కింగ్ మోడల్, వేస్ట్ మెటీరియల్ నుండి విద్యుత్ ఎలా ఉత్పత్తి చేయవచ్చు, హ్యూమన్ ఆర్ట్ మోడల్, బ్లెడ్ టెస్ట్, నీటిని శుద్ధి చేసే ప్రాజెక్ట్, రోడ్డు సేఫ్టీ నమూనా, టైప్ ఆఫ్ స్పీడ్స్ హైడ్రాలిక్ జెసిబి నమూనాలు ఆకట్టుకున్నాయి. నమూనాలను తిలకించేందుకు పెద ఎత్తున తల్లిదండ్రులు తరలివచ్చి విద్యార్థులను అభినందించారు. సైన్స్ నమూనాలు తయారీకి విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులను కరస్పాండెంట్ జి.నాగపేరయ్య, హెడ్‌మిస్ట్రెస్ అలీమ అభినందించారు.



నమూనాలను పరిశీలిస్తున్న కరస్పాండెంట్ జి.నాగపేరయ్య

## ధర్మాపురంలో పర్యటించిన కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్(పెద్దవప్పూరు), ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం ధర్మాపురం గ్రామంలో బుధవారం యువనాయకులు కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి తిరుగుతూ సంక్షేమ ఫలాలు సక్రమంగా అందాలంటే మరోమారు వైసిపి ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. అదేవిధంగా గ్రామంలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం నుండి అందుతున్న పథకాలను వివరించారు. వృద్ధులను ఫించన్లు అందుతున్నాయా అని అడిగి తెలుసు కున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని ఆయన వివరించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైసిపిని ఆశీర్వదించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



పథకాలను వివరిస్తున్న సాయిప్రతాప్‌రెడ్డి

## ఉపాధి పనులు పరిశీలించిన డ్వామా పీడి

ఓబుళదేవరచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త : మండలంలోని మిట్టపల్లి, మామిళ్లకుంట్లపల్లి పంచాయితీ పరిధిలోని ఉపాధి హామీ పథకం కింద చేపడుతున్న ఫారంపాండ్ పనులను బుధవారం డ్వామా పీడి జయప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతో పాటు ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పనులు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. డ్వామా పీడితో పాటు ఏపిడి శ్రీనివాసరెడ్డి, ఏపిఓ సుధాకర్, సాంకేతిక సహాయకులు రాజారెడ్డి, చంద్రారెడ్డి, హనుమంతరెడ్డి, రాజేంద్ర ఈసీ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.




ఉపాధి పనులు పరిశీలస్తున్న డ్వామా పీడి

## మానవ జీవన శైలిలో అత్యున్నతమైన మార్పులు సైన్స్ వల్లనే సాధ్యం - శ్రీ చైతన్య ఏజీఎం సుబ్బారెడ్డి

కదిరి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మానవ జీవన శైలిలో అత్యున్నతమైన మార్పులు సైన్స్ వల్లనే సాధ్యమని శ్రీ చైతన్య ఏజీఎం సుబ్బారెడ్డి తెలిపారు. నేషనల్ సైన్స్‌డే సందర్భంగా బుధవారం పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ అంశాలపై నమూనాలను తయారు చేశారు. ఈ సందర్భంగా ఏజీఎం సుబ్బారెడ్డి విద్యార్థులు తయారు చేసిన నమూనాలను పరిశృలించి పలు సూచనలు, సలహాలు అందించారు. పిల్లల్లో ఉన్న ప్రతిభను గుర్తించి వారికి సరైన మార్గాలను చూపించడంలో శ్రీ చైతన్య పాఠశాల ముందుంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిత, హరినారాయణ, హంజాన్, తేజశ్విని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నమూనాలను పరిశీలిస్తున్న దృశ్యం

## మండలంలో వేరుశనగ పంటకోత ప్రయోగం

నంబులపూలకుంట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మర్రికొమ్మదిన్నె , జౌకల గ్రామాలలో వ్యవసాయ అధికారి లోకేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేరుశనగ పంట కోత ప్రయోగాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులు వి. ఉత్తారెడ్డి ఎస్/ఆఫ్ గంగిరెడ్డి సర్వే నెంబర్ 34, ఆర్. లక్ష్మమ్మ వైఫ్/ఆఫ్ పుల్లయ్య సర్వే నెంబర్ 747-3లలో నిర్వహించిన పంటకోత ప్రయోగంకు సంబంధించి 5-5 చదరపు అడుగలలో దిగుబడి 15 కేజీ, 15.4 కెజి ( ఎకరాకు సరాసరి దిగు బడి 180 కెజి) వచ్చిందని వ్యవసాయ అధికారి లోకేశ్వరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బికె సిబ్బంది, ప్రత్యూష, సున్నుభాషా, రైతులు పాల్గొన్నారు.



పంట కోసం ప్రయోగం నిర్వహిస్తున్న వ్యవసాయ అధికారి

## వివాహ వేడుకకు హాజరైన హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

అనంతపురంలో బుధవారం జరిగిన వివాహ వేడుకకు యువ నాయకులు కేతిరెడ్డి హర్షవర్ధ న్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. అదేవిధంగా పెద్ద వడుగూరు మండలం చిత్రచేడు గ్రామంలో ఆదినారాయణ గృహప్రవేశానికి హర్షవర్ధన్‌రెడ్డి హాజరయ్యారు. ఆయన వెంట పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు వున్నారు.



వరునికి శుభాకాంక్షలు తెలుపుతున్న హర్షవర్ధన్‌రెడ్డి

## ప్రభుత్వాసుపత్రిలో పల్స్‌పోలియోపై శిక్షణ

యాడికి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

మండలంలోని రాయల చెరువు గ్రామంలోని ప్రభుత్వా సుపత్రిలో బుధవారం వైద్యాధికారి దేవరాజన్ ఆధ్వర్యంలో పల్స్ పోలియోపై బూత్ లెవల్ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మార్చి 3వతేదీ ఆదివారం ప్రతి గ్రామంలో పల్స్ పోలియో బూత్ ఏర్పాటు చేయడం జరు గుతుందని ఇందులో ఉదయం 7 నుండి సాయంత్రం 6 గంటల వరకు సిబ్బంది అందుబాటులో వుంటారని, 0-5 సంవత్సరాల లోపు పిల్లలకు తల్లిదండ్రులు పోలియోచుక్కలు వేయించాలన్నారు. ఆరోగ్య సిబ్బంది, 4, 5వతేదీల్లో ఇంటింటి సర్వే నిర్వహించి ఆదివారం పోలియో చుక్కలు వేయిం చుకోని పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. రాయల చెరువు వైద్యశాల పరిధిలో 20 బూతులను ఏర్పాటు చేయడం జరుగు తుందని, రైల్వేస్టేషన్‌లో ఒక బూత్ ఏర్పాటు చేస్తామన్నారు. 2 రూట్లకు ఒక సూపర్‌వైజర్, ఒక పోలియో బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రభుత్వ వైద్యశాల పరిధిలో 0-5 సంవత్సరాలలోపు పిల్లలు 1516 మంది వున్నారని వైద్యాధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ షబ్బీర్, ఆరోగ్య సిబ్బంది సరోజమ్మ, ఆశాలు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.



ఆరోగ్య సిబ్బందికి శిక్షణ ఇస్తున్న దృశ్యం

## శ్రీసరస్వతి విద్యామందిరంలో జాతీయసైన్స్ దినోత్సవం

తాడిపత్రిఅర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని గాంధీ కట్ట వద్ద వున్న శ్రీసరస్వతి విద్యామందిరంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అరవింద పాఠశాల కరస్పాండెంట్ మీనాక్షి నాయుడు, ప్రధాన ఉపాధ్యాయులు జె.వీరశేషయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను వారు తిలకించి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ షభ్యులు వంకదార శ్రీకాంత్, జయవరం మధుసూదన్‌గుప్తా, పెండే కంటి చంద్రశేఖర్, జె.బాలకేశంరెడ్డి, నాగరాజు, హెడ్‌మిస్ట్రెస్ వసుధ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.




సైన్స్‌ఎగ్జిబిషన్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

## నేటి నుండి శ్రీచౌడేశ్వరిదేవి నూతన ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాలు

యాడికి, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త


మండల కేంద్రంలోని సంతమార్కెట్‌లో గురువారం నుండి శ్రీచౌడేశ్వరిదేవి ఆలయం పునర్నిర్మాణ కార్యక్రమాలు ప్రారంభించనున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ, యువజన సేవాసంఘం సభ్యులు తెలిపారు. గురువారం ఉదయం ఆలయంలో అర్చకులు ప్రాతఃకాలపూజ, నవగ్రహ పంచదుర్గ హోమాలు, అవహేత హోమాలు, మహామంగళహారతి, అనంతరం తీర్థప్రసాదాల వితరణ, పుష్పాదివాసం, తదితర పూజా కార్య క్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా శ్రీచౌడేశ్వరిదేవి నూతన ఉత్సవ విగ్రహాలను గ్రామ పురవీధుల్లో మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు.

## ఘనంగా టైలర్స్ డే





కేక్‌ను కట్ చేసి సంబరాలు జరుపకుంటున్న టైలర్‌లు





మాట్లాడుతున్న పిటి ఆంజినేయులు

నల్లచెరువు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక గీతా మందిరంలో మండల అధ్యక్షులు పి.ముస్తపా ఆధ్వర్య ంలో టైలర్స్ డే ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భ ంగా మండల పరిధిలో ఉన్నటు వంటి టైరల్స్ హాజరై కేక్ కట్ చేసి ఒకరికొకకు తినిపించుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమానికి పిటి ఆంజినేయులు, జి.విజయ్ కుమార్ టైరల్ అసోషియేషన్ జనరల్ సెక్రటరీ వేమయ్య, శంకరాఛారి, మాదర్‌వలి, తుమ్మల బాబా ఫక్రుదీన్, మల్లికార్జున,రియాజ్, ప్రతాప్‌లు, విజయ్‌కుమార్, శ్యామల, షాహినా, సహారా,బి.కృష్ణమూర్తి,శివాజిరావు, మండల వ్యాప్తంగా పెద్దఎత్తున టైలర్స్ అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా పిటి ఆంజినేయులు మాట్లాడుతూ టైలర్ ఒక సామాన్య మానవుడు, చేసే పని కుట్టు పని, మనిషికి అందంగా వస్త్రాలు కుట్టి చక్కదిద్ది తయారు చేయడంలో టైలర్ గొప్పతనం అని, అలాంటి టైలర్ కార్మికులను ప్రభుతం ఏదో ఒక విధంగా ఆదుకోవాలని,విశ్వకర్మ యోజనకు సంబంధించి విధివిధానాలు టైలర్‌కు తెలియజేస్తూ ఈ సంక్షేమ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం ఈ సంక్షేమ పథకాన్ని అందరూ కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

